జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
బుధవారం 17
జూలై 2024



## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

రైతులకు సకాలంలో నగదు అందించాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి





భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి వరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను

---

## పోలీస్ అధికారులకు రివార్డులు

## కేసులను ఛేదించినందుకు ప్రశంసలు



**కొత్తగూడెం క్రైం, నవంబర్ 23**

గంజాయి అక్రమ రవాణా కేసుల్లో నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బందికి డీజీపీ జితేందర్ హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో శనివారం రివార్డులను అందజేశారు. భద్రాచలం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అధికారులు, సిబ్బందిని డీజీపీ ప్రశంసించారు. రివార్డులు అందుకున్న అధికారులను జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్‌రాజు అభినందిస్తూ శనివారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. - మిగతా3లో

## వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు
-దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం
-దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తూ వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు.

# ‘సీఎం రేవంత్ బ్రదర్స్ వల్లే చనిపోతున్నా

**మహబూబ్ నగర్ :** సీఎం రేవంత్ స్వగ్రామంలో మాజీ సర్పంచ్ ఆత్మహత్యకు పాల్పడడం కలకలం రేపుతోంది. ఈ క్రమంలో లభ్యమైన సూసైడ్ నోట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ‘సీఎం సోదరుల వల్లే తాను ఆత్మహత్య చేసుకుంటున్నా.’ అని అందులో పేర్కొన్నట్లు తెలుస్తోంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగర్‌కర్నూల్ జిల్లా వంగూరు మండలంలో సీఎం సొంతూరు కొండారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ సర్పంచ్ పాంకుంట్ల సాయిరెడ్డి (85) కల్వకుర్తిలో శుక్రవారం సాయంత్రం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కాగా, ఇటీవల గ్రామంలో నూతనంగా నిర్మించిన పశు వైద్యశాల ప్రహరీ గోడ నిర్మాణమే దీనికి కారణమని సమాచారం. పశు వైద్యశాల వెనుకాలే సాయిరెడ్డి ఇల్లు ఉండగా.. ఆయన ఇంటికి దారి లేకుండా ప్రహరీ గోడ నిర్మించారనే వివాదం నెలకొంది. దీంతో మనస్తాపానికి గురైన సాయిరెడ్డి కల్వకుర్తి వచ్చి బలవన్మరణానికి పాల్పడినట్లు సమాచారం.కాంగ్రెస్‌లో క్రియాశీలక పాత్ర పోషించిన సాయిరెడ్డి కొండారెడ్డిపల్లి గ్రామానికి 2 దఫాల్లో 13 ఏళ్ల పాటు సర్పంచ్‌గా ఉన్నారు. గ్రామాభివృద్ధి కోసం నిస్వార్థంగా పని చేశారన్న పేరు సాయిరెడ్డికి ఉంది. అతనికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరుగా విలపించారు.తన తండ్రి బెదిరించి కొట్టారని.. అందుకే ఆయన మనస్తాపంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడని సాయిరెడ్డి కొడుకు మాధవరెడ్డి ఆరోపించారు. ‘మా ఇంటికి పోకుండా గోడ అడ్డం కడుతుంటే మా నాన్న చాలా బాధపడ్డారు. ఊర్లో గ్రామ పంచాయతీ వారు వంగూరు పోలీసులను తీసుకొచ్చి ఆయన్ను కొట్టారు. ఇన్ని రోజులు బెదిరించి ఇప్పుడు చచ్చే వరకూ తెచ్చారు. కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు సైతం మా నాన్నను బెదిరించారు. సూసైడ్ నోట్‌లో ఎవరెవరి పేర్లు ఉన్నాయో ఏమో.? మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. వాళ్లను ఎదిరించి మేం బతకలేం.’ అని చెప్పారు.కాగా, ఆత్మహత్యకు ముందు మృతుడు సాయిరెడ్డి రాసిన సూసైడ్ నోట్ వైరల్ అవుతోంది. మాజీ సర్పంచ్ ఆత్మహత్య చేసుకున్నారనే విషయం తెలియడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులంతా అక్కడికి చేరుకున్నారు. పోలీసులు సైతం ఆ ప్రాంతానికి చేరుకున్నారు. ఈ క్రమంలో సూసైడ్ నోట్ గమనించిన కొంతమంది దాన్ని ఫోటో తీసీ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా వైరల్ అవుతోంది.అటు, ఈ ఘటనపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రదర్స్ అరాచకాలు తట్టుకోలేక సీఎం స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పాముకుంట్ల సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ‘ఇది ఆత్మహత్య కానే కాదు.. ముఖ్యమంత్రి సోదరులు చేసిన హత్య. 6 నెలల క్రితం ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారనే కక్షతో.. 40 ఏళ్ల క్రితం కట్టుకున్న ఇంటి ముందు పశువుల దవాఖానాను కట్టారు. సీఎం ఆదేశాలతో ఇంటికి దారి కూడా లేకుండా అడ్డంగా గోడ కట్టేందుకు పూనుకోవడంతోనే తీవ్ర మనస్తాపానికి గురై సాయిరెడ్డి ఆత్మహత్య చేసుకున్నారు. రెండుసార్లు కొండారెడ్డిపల్లికి సర్పంచ్‌గా ఎన్నో సేవలందించిన వ్యక్తిని గౌరవించాల్సింది పోయి, 85 ఏళ్ల వయస్సున్న పెద్దాయన అని కూడా చూడకుండా గత కొన్ని నెలలుగా వేధింపులకు గురి చేయడంతో తట్టుకోలేకే చివరికి పురుగుల మందుతాగి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు ముందు సూసైడ్ నోట్‌లో చాలా స్పష్టంగా సీఎం బ్రదర్స్ తనపై కక్ష కట్టడం వల్లే చనిపోతున్నానని సాయిరెడ్డి స్పష్టం చేసిన నేపథ్యంలో.. దీనికి సీఎం రేవంత్ రెడ్డి పూర్తి బాధ్యత వహించాలి. పోలీసులు సూసైడ్ నోట్ ఆధారంగా కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలి. రాష్ట్రంలో సీఎం, ఆయన సోదరుల అరాచకాలకు అంతే లేకుండా పోయిందని స్పష్టమవుతోంది. ఇది ప్రజాపాలన కాదు.. అరాచక పాలన, నియంత పాలన, దుర్మార్గపు పాలన.’ అని కేటీఆర్ మండిపడ్డారు.

## ముందస్తు పరీక్ష - క్యాన్సర్ నుండి రక్ష

**మద్దికేర :** మండల కేంద్రమైన మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ రాగిణి ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో మద్దికేర మండలంలోని పలు వీధుల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది టీం లాగా ఏర్పడి శనివారం రోజున ప్రజల ఇంటి వద్దనే క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు మాట్లాడుతూ ముందస్తు పరీక్ష ద్వారానే క్యాన్సర్ నుండి రక్షణ పొందవచ్చు,18 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్క పౌరులు వారి ఇంటి వద్దకే వచ్చే హెల్త్ టీంకు సహకరించి సందేహించకుండా, నిర్లక్ష్యం చేయకుండా,ఆలస్యం చేయకుండా క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవాలని,క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తో సాధ్యమని డాక్టర్లు తెలిపారు.

## సీఎం రేవంత్ లో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారుల భేటీ

**హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి తో జూబ్లీహిల్స్ నివాసంలో జలమండలి, ఇరిగేషన్ ఉన్నతాధికారులు సమావేశమయ్యారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల కోసం 20 టీఎంసీ ల గోదావరి జలాల తరలింపు పైన సమీక్ష జరిపారు. కొండపోచమ్మ , మల్లన్న సాగర్ ప్రాజెక్టు ల నుంచి నీటి తరలింపు పైన సమగ్ర నివేదిక తయారు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ ప్రాజెక్టు నుంచి నీటి తరలింపునకు ఎంత వ్యయం అవుతుంది,

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**ఖమ్మం :** జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇప్పటివరకు 45వేల 625 మెట్రిక్ టన్నులు ధాన్యం రాగా తేమశాతాన్ని పరిశీలించి 28వేల 847 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 18వేల 542 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీలో నమోదు చేసిన ధాన్యం వివరాలకు ఉన్న వ్యత్యాసానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీ చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతా ప్రమాణాలను పరిశీలించి, తేమశాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్నిబ్యాగుల సరఫరా చేసుకున్నప్పుడు నాణ్యతను పరిశీలించాలని సూచించారు. రానున్న మూడు వారాల్లో ధాన్యం ఎకువ పరిమాణంలో రానున్నట్లు కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి, డీఆర్డీవో ఎస్.సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ అధికారులకు రివార్డులు కేసులను ఛేదించినందుకు ప్రశంసలు

-మొదటిపేజీ తరువాయి

%2023 సంవత్సరంలో గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నిందితులకు త్వరితగతిన శిక్షలు పడేవిధంగా కృషి చేసిన అప్పటి భద్రాచలం ఇన్‌స్పెక్టర్ నాగరాజురెడ్డి, ఎస్సై శ్రీకాంత్, కోర్టు డ్యూటీ ఆఫీసర్ సుధీర్‌ల కృషిని ఎస్పీ ప్రశంసించారు. భద్రాచలం పోలీస్‌స్టేషన్‌లో 480కిలోల గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడిన ఇద్దరికి 10ఏండ్ల కఠిన కారాగార శిక్షతోపాటు ఒక్కొక్కరికీ రూ.లక్ష జరిమానా పడే విధంగా కోర్టుకి సాక్ష్యాధారాలను సమర్పించి సమర్థవంతంగా పని చేసినందుకు రివార్డులను అందించినట్లు ఎస్పీ తెలిపారు. కేసులో కీలకంగా వ్యవహరించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ్‌కుమార్‌ని సైతం ఎస్పీ అభినందించారు.

## రెండు కేసులలో ఇద్దరు నిందితులు అరెస్టు

**జోగులాంబ గద్వాల :** రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ ఆరు లక్షలు తీసుకున్న పసుల అంకిత అనే మహిళ, జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఆఫీస్ ముందు కారు అద్దాలు పగల కొట్టి 3,60,000 నగదు దొంగతనం చేసిన నెల్లూరు జిల్లా కప్పట్రాళ్ల గ్రామానికి చెందిన ప్రసంగి అనే వ్యక్తి ని పోలీసులు అరెస్టు చేసారు. ప్రసంగి నుంచి ,3,10,000 నగదు రికవరీ చేసారు. వీళ్లిద్దరిని కూడా శనివారం రిమాండ్ కు తరలిస్తున్నట్టు ఎస్పీ తోట శ్రీనివాసరావు తెలిపారు. దొంగతనం చీటింగ్ కేసులను ఛేదించిన పోలీసులకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి సత్యనారాయణ ,గద్వాల సీఐ శ్రీనివాస్ గద్వాల పట్టణ ఎస్సై కళ్యాణ్ రూరల్ ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు

## కాంగ్రెస్ గారడీలను మహారాష్ట్ర ప్రజలు నమ్మలేదు

**హైదరాబాద్ :** మహారాష్ట్రలో 5 గ్యారంటీల పేరిట కాంగ్రెస్ చేసిన గారడీ ప్రజలు నమ్మలేదు అని స్పష్టం అయ్యిందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ మోసాలను మహారాష్ట్ర ప్రజలు గుర్తించి గుణపాఠం చెప్పారు. తెలంగాణలో మహిళలకు ? 2,500 ఇస్తామన్న మహాలక్ష్మి పథకం అమలు చేయకుండా మహారాష్ట్ర లో ?3,000 ఇస్తామనడం, రైతు భరోసా ఎగ్గొట్టడం, ఆసారా ధోఖా, రైతు రుణమాఫీ ఏడాది గడుస్తున్నా పూర్తి చేయకపోవడం వంటివి మహారాష్ట్ర లో తీవ్ర ప్రభావం చూపెట్టాయి. తెలంగాణ ప్రజలు మహారాష్ట్ర లోని ముంబయి, షోలాపూర్ , పూణే, నాందేడ్ వంటి ప్రాంతాల్లో అత్యధికంగా నివసిస్తుండడం వలన కాంగ్రెస్ మోసాలు విరివిగా మహారాష్ట్ర లో ప్రచారం అయ్యాయి అనేది సుస్పష్టమయిందని అన్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలను ఖండించండి

**-వై ప్రకాష్.**

**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి:**



మోడీ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు ఖండించండి అని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తారీకున జిల్లా కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి అని అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కే యం రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సింగరేణి మండలం పేరుపెల్లి గ్రామంలో శనివారం నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను కార్మికుల నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ లక్షలాదిమంది రైతుల కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమార్పణలు చెప్పి రైతులకు కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని ఎం ఎస్ పి పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలకు పూనుకున్నాడని ఎన్నో త్యాగాలతో సాధించుకున్న రైతు కార్మిక చట్టాలను రద్దు చేస్తూ దేశంలో ఉన్న అన్ని రకాల ప్రభుత్వ పరిశ్రమలను భూములను బహుళ జాతి కంపెనీలకు బడ పారిశ్రామికవేత్తలకు తాకట్టు పెట్టినాడని,దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురి అయ్యే పరిస్థితికి వచ్చిందని, సాధించుకున్న హక్కులను చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరినారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలెం గురవయ్య, చంద్రయ్య, బైరుమల లక్ష్మయ్య, వై. జానకి, సుగుణ, కోటక్క, మంగమ్మ, నాగేశ్వరరావు, కోటయ్య, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా హక్కులను హరిస్తున్న బీజేపీ ప్రభుత్వం

**- అఖిల పక్ష కమిటీ.**

**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి:**



ప్రజా హక్కులను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం హరిస్తుందని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. శనివారం కారేపల్లిలోని సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన అఖిల పక్ష ప్రజాసంఘాల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, రైతు కూలీ సంఘం జిల్లాకార్యదర్శి వై.ప్రకాశ్, గుగులోత్ తేజానాయక్ లు మాట్లాడుతూ ప్రజలకు అందిచాల్సిన ఆహారం, ఆరోగ్యం, విద్యా ఉపాధి, ఉద్యోగ వంటి వాటిని విస్మరిస్తూ కార్పోరేట్ మిత్రులకు తాయిలాలతో సంతృప్తి పరుస్తుందన్నారు. పంటలు గిట్టుబాటు ధర అప్పులలో కూరక పోయిన రైతును రుణవిముక్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తే పట్టించుకోని మోడీ ప్రభుత్వం తన కార్పొరేట్ మిత్రులకు రూ.లక్షలకోట్లు రుణాలను మాఫీ చేసిందన్నారు. కనీస మద్దతు ధరను ఉత్పత్తి ఖర్చుకు 50శాతం కల్పించి నిర్ణయించాలని ప్రభుత్వం నియమించిన కమిటీలు పేర్కొన్న దానిని అనుసరించకుండా ధరను నిర్ణయించటంతో రైతులు నష్టపోతున్నారన్నారు. కార్మిక చట్టాలను 4 లేబర్‌కోడ్‌లు మార్పుచేసి కార్మికులతో వెట్టిచాకిరిని చట్ట బద్ధం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ ప్రయివేటీకరణతో ప్రజలపై మరింత భారాలు పడబోతున్నాయని దీనిని అన్ని వర్గాల ప్రజలు అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా రాక, రుణాల మాఫీ కాక రైతులు పెట్టుబడులకు అధిక వడ్డీలకు అప్పుచేస్తున్నారన్నారు. వానాకాలం, యాసంగి రైతు భరోసాలను వెంటనే విడుదల చేయాలన్నారు. భూ సేకరణలో పాలకులు అవలంభిస్తున్న నియంతృత్వ, దమనకాండను సహించేది లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతు,కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించే అందోళననుజయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో సీఐటీయు మండల కన్వీనర్ కే.నరేంద్ర, ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు, వ్యకాస నాయకులు దాసరి మల్లయ్య, తలారి దేవప్రకాశ్, పీవోడబ్ల్యూ జిల్లా నాయకురాలు వై.జానకీ తదితరులు పాల్గొన్నారు.

# మాల్యాకు నివాళులర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు

**కారేపల్లి, నవంబర్ 23,ప్రజా జ్యోతి :**

ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వైరా శాసనసభ్యుడు మాలోతు రామదాసు నాయక్ సోదరుడు మాలోత్ మాల్యాకు సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. శుక్రవారం రాత్రి హేమచంద్రపురంలోని మాల్యానివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో మాట్లాడి మాల్యా నాయక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ నాయకులు బానోతు రామ్మూర్తి, దుగ్గినేని శ్రీనివాసరావు, నర్సింగ్ శ్రీనివాసరావు, అడపా పుల్లారావు తదితరులు ఉన్నారు.



# యాదవుల వన సమరాదానను జయప్రదం చేయండి

**- వనసమరాధన కరపత్రిక ఆవిష్కరణ.**



**కారేపల్లి,నవంబర్ 23,ప్రజా జ్యోతి:**

యాదవ బంధుమిత్రుల వనసమరాధన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సింగరేణి మండల యాదవ సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు శనివారం కారేపల్లి గ్రామంలోని యాదవ బజార్ లో కరపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ సంఘం పెద్దలు మాట్లాడుతూ.. అఖిలభారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా యాదవ బంధుమిత్రుల వన సమరాధన కార్యక్రమాన్ని ఆదివారం ఖమ్మం లోని చెరుకూరి మామిడి తోటలో నిర్వహించనున్నారని, ఈ కార్యక్రమాని యాదవ్ బంధు మిత్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. యాదవులు ఐక్యమత్యంతో ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైందని, పార్టీలకు అతీతంగా యాదవులు జాతి కోసం పాటుపడాలని అన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ అఖిలభారత యాదవ మహాసభ నాయకులు ఈ కార్యక్రమంలోపాల్గొంటారని, రాజకీయ, వర్గాలకతీతంగా ప్రతి యాదవ కుటుంబం పాల్గొనీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘ పెద్దలు పాలిక ముత్తయ్య, ఇదిగాని ఉపేందర్, పాలిక కోటయ్య, జంగ వెంజటేశ్వర్లు, పాలిక శ్రీనివాస్, మారబోయిన రామచంద్రయ్య, ఎనికే రవీందర్, జంగ మధు, తోకల సాయి,ఇదిగాని నాగేష్, ఇదిగాని సారయ్య, తోకల సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం



**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**

శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయం వర్తక సంఘం మధిర శనివారం శనివారం సందర్భంగా అన్న గోవిందం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమము ప్రారంభించ వారు లిశ్రీమాన్ డోకుపర్తి మేధస్వి, తల్లిదండ్రులు: మణికంఠ – నిహారిక, తాతయ్య –నాయనమ్మ డోకుపర్తి సత్యంబాబు– ఝాన్సీ, శ్రీమాన్ దాచేపల్లి రాము ధర్మపత్ని నాగమణి శ్రీమాన్ భవిరిశెట్టి రవికుమార్ ధర్మపత్ని లక్ష్మీ అలేఖ్య శ్రీమాన్ రావిరాల సత్య చాణిక్య, శ్రీమాన్ శంభుని వెంకట శ్రీనివాస శాస్త్రి ధర్మపత్ని సంద్యా లక్ష్మి, శ్రీమాన్ గోకుల్ భరద్వాజ్, శ్రీమాన్ సుభాష్ భరద్వాజ్, శ్రీమాన్ రాధమ్మ దాతలుజి ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమిటీ సభ్యులు కపిలవాయి జగన్మోహన్రావు, వెచ్చ శ్రీనివాసరావు, వేముల ఆంజనేయులు, డోకుపర్తి సత్యంబాబు, కొల్లా శ్రీనివాసరావు, రావిరాల శశి కుమార్ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలుశ్రీ స్వామివారి మంగళా శాసనములతో అష్టైశ్వర్యములు ఆయురారోగ్యములతో ఉండాలని కోరుకుంటూ కమిటీ పక్షమున ధన్యవాదములు తెలిపారు.

## జార?ండ్ విజయంతో బీజేపీకి చెంపపెట్టు

-రికార్డ్ విజయం సాధించిన ప్రియాంక గాంధీకి అభినందనలు.

-కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పెంద్ర అంజయ్య.



పాలేరు నవంబర్ 23 ప్రజా జ్యోతి

జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమి ఘన విజయం బీజేపీ పార్టీకి చెంపపెట్టు లాంటిదని, దేశంలో మాకు తిరుగే లేదని, మొత్తం మాదే హవ్వా అని విర్రవీగుతున్న బీజేపీ పార్టీకి జార?ండ్ రాష్ట్ర ప్రజలు సరైన బుద్ధి చెప్పారని కాంగ్రెస్ పార్టీ కూసుమంచి మండలం నాయకులు పెంద్ర అంజయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ శనివారం జార?ండ్ తో పాటు మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన సంధర్భంగా జార?ండ్ రాష్ట్రంలో ఇండియా కూటమికి అక్కడి ప్రజలు మంచి విజయాన్ని అందించారని, జార?ండ్ ప్రజలందరికి కృతజ్ఞతలు తెలిపారు. మహారాష్ట్రలో బీజేపీ పార్టీ చెప్పిన మాయ మాటలను నమ్మి ఓట్లేశారని తెలిపారు. మోసపూరిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన బీజేపీ తన వక్రబుద్ధిని మరోసారి చూపించిదన్నారు. ఈవీఎంలో మోసం జరిగినట్లుగా ప్రతి పక్షపార్టీల ఎంపీలు ఆరోపిస్తున్నారని, అందులో వాస్తవం లేకపోతే బీజేపీ ప్రభుత్వం నిరూపించుకోవాల్సి వస్తుందన్నారు.

-ప్రియాంక గెలుపు కాంగ్రెస్ యువతకు మలుపు.

కేరళా రాష్ట్రం వయినాడ్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రియాంక గాంధీ అద్భుతమైన విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు పెంద్ర అంజయ్య సంతోషం వ్యక్తం చేశారు. వయినాడ్ ప్రజలు బీజేపీ పార్టీ మాయమాటలను నమ్మకుండా జూనియర్ ఇందిరమ్మ అని భావించే ప్రియాంకా గాంధీకి వయినాడ్ ప్రజలు రికార్డ్ విజయాన్ని అందించారని, కాంగ్రెస్ పార్టీ తరుపున వయినాడ్ ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు. 4లక్షల ఓట్లకు పైగా మెజారిటీతో గెలిచిన ప్రియాంక గాంధీ కి అంజయ్య అభినందనలు తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ భవిష్యత్ కు పునాది లాంటిదని, యువతకు మలుపు లాంటిదని అన్నారు. రాబోయే ఢిల్లీ ఎన్నికలతో పాటు భవిష్యత్ లో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఇండియా కూటమి కచ్చితంగా విజయం సాధిస్తుందని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవ్వడం ఖాయమని జోస్యం చెప్పారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి నవంబర్23 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ ముఖ్య అనుచరుడు దొడ్డ శ్రీనివాసరావు వారికి మనవడు పుట్టిన సందర్భంగా,శనివారం శాసన సభ్యురాలు వారి గృహానికి వెళ్లి చిన్నారిని ఆశీర్వదించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,కమల్ పాషా, మాజీ సర్పంచ్ పాకలపాటి శ్రీనివాసరావు,శివ వేణు తదితరులున్నారు.

# ప్రాంగణ నియామకాలలో యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



హైదరాబాద్కు చెందిన ప్రముఖ సంస్థ 10,000 కోడర్కు తమ కళాశాల నుండి 16 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ఛైర్మన్ జి. కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ప్లేస్మెంట్స్ కు ముఖ్య అతిథిగా హాజరైన కృష్ణ, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం సాధించాలంటే ముందుగా పట్టుదల కలిగి ఉండాలని పట్టుదల లేనిదే గమ్యం చేరలేమని వారు తెలిపారు. సాధించిన ఉద్యోగాన్ని నిలబెట్టుకొనేలా కృషి చేయాలని వారు విద్యార్థులకు సూచించారు. ప్రముఖ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సంస్థ 10,000 కోడర్స్ ఎంపికైన విద్యార్థులకు వారి వారి అర్హతను కమ్యూనికేషన్ స్కిల్ను బట్టి సంస్థను ఎంపిక చేస్తారని, 10,000 కోడరు 50 కు పైగా సంస్థలతో అవగాహనా ఒప్పందం కలిగి ఉందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులకు వారి వారి సంస్థను అనుసరించి 3 నుంచి 5 లక్షల వార్షిక ఆదాయం అందుతుందని వారు తెలిపారు. వీరితో పాటు మరి కొంత మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు, కొంత కాలం ఉచితంగా శిక్షణను అందించి ఉద్యోగ నియామకాలు చేపడతారని వారు తెలిపారు. కోడింగ్, గ్రూప్ డిస్కషన్ మరియు ఆప్టిట్యూడ్ పరీక్షలు నిర్వహించి విద్యార్థులను ఎంపిక చేసినట్లు, విద్యార్థులలోని లోటు పాట్లను తెలుపుతూ అసెస్మెంట్ రిపోర్ట్ అందించినట్లు తద్వారా విద్యార్థులు తమ అర్హతలను తెలుసుకోగలరని కళాశాల ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్ తెలిపారు. ఎంపిక కాబడిన విద్యార్థులను వారు అభినందించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 10,000 కోడర్స్ కోఫౌండర్ రాకేష్, జనరల్ మేనేజర్ బి. సురేష్, హెచ్.ఆర్. అండ్ కమ్యూనికేషన్ ట్రైనర్ సాయి సాహితీ మరియు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, గుండాల ప్రవీణ్ కుమార్, డాఎం జె. రవీంద్రబాబు, డా. యన్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి యూనిట్ లు గ్రౌండింగ్ కు కృషి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

-లబ్దిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలి

-ఇందిరా మహిళా శక్తి, ధాన్యం కొనుగోళ్ళు, ఉపాధి హామీ పనులపై సమీక్షించిన అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి






గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ కు అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ ల పురోగతిపై, ధాన్యం కొనుగోళ్ళు, ఉపాధి హామీ పనులపై అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, అధికారులు మండల స్థాయిలో రెగ్యులర్ గా సమీక్షించుకోవాలని, అధికారులు అనాసక్తితో పనిచేస్తే ఫలితాలు ఉండవని తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామి క్రింద మంజూరై పెండింగ్ లో ఉన్న పనులు చేపట్టి త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో ఆగిపోయిన పనులు ఏ స్టేజిలో ఆగిపోయాయో, వాటి పూర్తికి ఏం చేయాలో నివేదిక తయారు చేసి సమర్పించాలని అదనపు కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. మండల స్థాయిలో రివ్యూ నిర్వహిస్తూ క్షేత్ర స్థాయిలో పనులు వేగంగా జరిగేలా చూడాలని అన్నారు. మహిళా స్వశక్తి సంఘాల సమావేశాలు రెగ్యులర్ గా జరగాలని, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం, ఇందిరా మహిళా డైరీ, వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు తదితర అంశాలను చర్చించాలని అన్నారు. బుక్ కీపింగ్ సరిగ్గా నిర్వహించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్ పై మండలాల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ప్రతి మండలంలో ఏపిఎం నెలకు ఎన్ని ఇందిరా మహిళాశక్తి యూనిట్లు గ్రౌండింగ్ చేస్తున్నారు, నిర్దేశించుకున్న లక్ష్యాలకు ఎంత తక్కువ అవుతుంది, వాటికి గల కారణాలతో నివేదికలు తయారుచేయాలని, రాబోయే సమీక్షా సమయానికి ఈ నివేదికలు అందించకపోతే అధికారులపై చర్యలు తీసుకుంటానని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి మండలంలో మహిళా శక్తి సంఘాల సమావేశాలు ఎలా జరుగుతున్నాయి, మహిళా సంఘాల గ్రేడింగ్ పెంచేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. మండలాలకు కేటాయించిన లక్ష్యాల మేరకు లబ్దిదారుల గుర్తింపు వంద శాతం పూర్తి కావాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో మీ సేవా కేంద్రాల గ్రౌండింగ్ వచ్చే సమావేశం నాటికి పూర్తి కావాలని, దాని ప్రకారం లబ్దిదారులను గుర్తించాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. క్యాంటీన్ ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ గ్రౌండ్ చేసిన తర్వాత, అవి లాభసాటిగా నడిచేలా ఎప్పటి కప్పుడు అవసరమైన సహకారం అందజేయాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ మండలాల వారీగా ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీ వివరాలు, రైతులకు చేసిన చెల్లింపులు, సన్న రకం ధాన్యం బోనస్ చెల్లింపు, ధాన్యం తరలింపుకు తీసుకుంటున్న చర్యలు, తదితర అంశాలను రివ్యూ చేశారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అదనపు డిఆర్డిఓ నూరొద్దీన్, శిరీష, డిపిఎం లు, ఏ.పి.ఎం.లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా కార్పేడియం 2కె 24 వేడుకలు















**పాలేరు నవంబర్23 ప్రజా జ్యోతి**

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ నందు కార్పేడియం 2k24 వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ విద్యార్థులకు నేటి సమాజంలో సాంకేతిక నైపుణ్యాలతో పాటు సాంస్కృతిక, సామాజిక అంశాలపై అవగాహన చాలా ముఖ్యమని, అందుకు ఇలాంటి కార్పోడియం వేడుకలు దోహదపడతాయని తెలిపారు. కళాశాల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ విద్యార్థికి విద్యతో పాటు కళాశాల పట్ల ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేయటానికి మానసిక ఉల్లాసానికి దోహదపడేటటువంటి క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడానికి దోహదం పడుతుంది అని దానికి శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజీ తగిన ఏర్పాట్లు చేయడం జరిగింది అన్నారు. కళాశాల డైరెక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువులకే పరిమితం కాకుండా తమలో ఉన్నటువంటి కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తద్వారా వారు మానసిక ఉత్తేజంతో వివిధ అంశాలపై సరైన రీతిలో శిక్షణ పొందడానికి అవకాశం లభిస్తుంది అన్నారు, దానికి అనుగుణంగా మూడు రోజులుగా కార్యక్రమాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులను అన్ని రకాలుగా సిద్ధం చేయడానికి ఇది సరైన వేదిక అని, విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలలో ఎంతో ఉత్సాహంగా పాల్గొని వారి యొక్క నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఇదే సరైన సమయం అని తెలిపారు. కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర శ్రమ కేవలం విద్యనార్జించడంతో అనే కాకుండా మానసిక ఉల్లాస కార్యక్రమాలకు తగిన సమయాన్ని కేటాయించడం ద్వారా అనేక అధునాతన అంశాలపై తక్కువ సమయంలోనే జ్ఞానాన్ని పొందవచ్చునని తెలిపారు. కళాశాల ప్లేసెమెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్ కానుగంటి మాట్లాడుతూ మా కళాశాల నుంచి చదువు పూర్తి చేసుకొని వెళ్లే ప్రతి విద్యార్థి కి అత్యుత్తమ ప్లేసెమెంట్ మంచి వేతనం తో కూడినది ఇవ్వాలనే కృతనిచ్చయమ్ తో ఉన్నామని, దానికి తగినవిధంగా మొదటి సంవత్సరం నుంచే శిక్షణ ఇస్తున్నాము అని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డీన్ డాక్టర్ సుదర్శన్ రచించిన ఇంటర్నెట్ అఫ్ థింగ్, సైబర్ సెక్యూరిటీ , ఈ సి ఈ విభాగ అధిపతి డాక్టర్ రాజేష్ రచించిన సిగ్నల్స్ అండ్ సిస్టమ్స్ పలు పుస్తకాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి . తదనంతరం వివిధ కార్యక్రమాల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జరిగింది . ఈ కార్యక్రమంలో కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి,ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్, హెచ్ ఓ డి లు కృష్ణ ప్రసాద్, శ్రీ కుమార్ , హరి ప్రసాద్, చిరంజీవి , శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ డీన్ వర్మ , ఏజిఎం గోపాలకృష్ణ, జిఎం కృష్ణ, రీజనల్ ప్రిన్సిపల్ రత్నాకర్, ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, కళాశాల నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మదిరలో మొన్న అక్రమ ఇసుక తోలకుండ గాడి పెట్టారు నేడు పూడ్చారు

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఇసుక అక్రమ రవాణాను అరికట్టే వారే లేరా ఇసుక అక్రమ రవాణా వల్ల ప్రభుత్వానికి ఎంతో ఆదాయం కోల్పోతుంది. ఇసుక అక్రమ తొలకాలను అరికట్టేందుకు మధిర పట్టణ టౌన్ ఎస్ఐ సంధ్య పట్టణం లో వైరా ఏటి నుంచి ఇసుక తొలకాలను అరికట్టేందుకు రెండు రోజుల క్రితం జెసిబి సహాయంతో గాడి కొట్టించగా శనివారం దానిని మట్టితో పూడ్చి ఇసుక తొలకాలను యాదృచ్ఛికంగా కొనసాగిస్తున్నారు. పోలీసులు ఇసుక అక్రమ తొలకాలను అరికట్టేందుకు చేసిన ఫలితం శూన్యం అవడంతో ప్రజలు ఇసుక అక్రమ రవాణా దారులు ఎంతకైనా తెగిస్తారని మాటలు మధిర ప్రజలలో వినిపిస్తుంది.







# మహారాష్ట్రలో ఘన విజయం పట్ల తాండ్ర వినోద్ రావు హర్షం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కీలకమైన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని మహా యుతి కూటమి కాంగ్రెస్ జట్టును మట్టికరిపించి ఘన విజయం సాధించడం పట్ల ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు హర్షం వ్యక్తం చేసారు. మోడీ జీ, అమిత్ షా జీ, నడ్డాజీ నేతృత్వంలో బీజేపీ పట్ల ప్రజలకున్న అమితమైన విశ్వాసానికి ఈ ఎన్నికల ఫలితాలు దర్పణం పడతాయని ఆయన వ్యాఖ్యానించారు. హిందూ సమాజంపై విషం చిమ్మే శక్తుల కెప్టెన్ గా రాహుల్ గాంధీ చేసిన అసత్య ప్రచారాన్ని ప్రజలు ఓటు తో తిప్పి కొట్టారని ఆయన వ్యాఖ్యానించారు. తెలుగు ప్రజలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఇన్ఫ్లుఎన్సర్స్ తో టచ్ లో ఉన్న వినోద్ రావు మహారాష్ట్ర ఫలితాలు వెలువడగానే బంధు మిత్రులు, కుటుంబ సభ్యులు, కార్యకర్తలతో కలిసి మిఠాయిలు పంచి సంబరాలు జరిపారు. ఇది దేశంలో బీజేపీ ప్రభంజనానికి, మోడీ జీ అద్భుత పాలనకు నిలువెత్తు నిదర్శనం. గత ఎన్నికల్లో సువర్ణావకాశం చేజార్చుకున్న ఖమ్మం ఓటర్లు సైతం జరిగిన తప్పునకు చింతిస్తున్నారు. తెలంగాణలో కమల వికాసానికి మహారాష్ట్ర ప్రజల తీర్పు రూఢి చేస్తోంది," అని వినోద్ రావు అన్నారు. మహారాష్ట్ర లో ప్రచారం చేసి విజయానికి దోహదపడిన తెలంగాణ బీజేపీ నేతలు, మంత్రులకు ఆయన అభినందనలు తెలిపారు

# ప్రియాంక గాంధీ విజయం పట్ల మంత్రి తుమ్మల హర్షం



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

కేరళలో వయనాడ్ లోక్ సభ ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. వయనాడ్ ప్రజల తీర్పు అమోఘం అన్నారు. మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెగంట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజరిటీతో ఘన విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందన్నారు. వయనాడ్లో రాహుల్ గాంధీ రికార్డును ప్రియాంక గాంధీ బ్రేక్ చేసి ప్రజల అభిమానాన్ని చూరగోన్నారు. విద్యావంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉండటం వారిపట్ల గౌరవాన్ని, నమ్మకాన్ని సూచిస్తుందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కు గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు తెలంగాణ ప్రజల తరఫున మంత్రి తుమ్మల ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# వైకల్యం లక్ష్యసాధనలో అడ్డు కావద్దు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ఏ అంశంలోనూ దివ్యాంగులు నిరుత్సాహ పడవద్దు
-దివ్యాంగుల క్రీడా స్ఫూర్తి అందరికీ ఆదర్శం
-దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్









ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

వైకల్యం లక్ష్యసాధనలో అడ్డుకావద్దని, ఆత్మస్థైర్యం, పట్టుదలతో ముందుకు వెళ్తూ వైకల్యం శరీరానికే తప్ప మనస్సుకు, ఆలోచనకు కాదని నిరూపించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. డిసెంబరు 3న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకుని శనివారం జిల్లా కలెక్టర్ స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యాంగుల ఆటల పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై జెండా ఊపి ప్రారంభించారు. క్రీడా పార్టీలలో పాల్గొనేందుకు వచ్చిన ప్రతి ఒక్క దివ్యాంగుడిని పలకరిస్తూ, వారికి కరచలనం చేస్తూ, సెల్ఫీ ఫోటోలు దిగుతూ వారి సంతోషంలో పాలు పంచుకున్నారు. దివ్యాంగులను ఉత్సాహపరిచేందుకు క్యారమ్స్ క్రీడా పోటీల్లో కలెక్టర్ సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి వ్యక్తి ఏదో ఒక సమయంలో వైకల్యంతో బాధ పడతారని కానీ ఆ వైకల్యం మన లక్ష్య సాధనలో అడ్డు కావద్దని తెలిపారు. దివ్యాంగులు ఇతరులకు ఏ విధంగా కూడా తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారని, వారు క్రీడల్లో చూపిస్తున్న ప్రతిభ, స్ఫూర్తి అందరికీ ఆదర్శమని అన్నారు. క్రీడా పోటీలలో దివ్యాంగులు ట్రై సైకిల్, పరుగు, చెస్, క్యారమ్స్, షార్ట్ పుట్ ఆటలు ఆడారు. గెలుపొందిన క్రీడాకారులకు క్రీడల్లో పాల్గొన్న వారందరికీ డిసెంబర్ 3న జరిగే అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు కలెక్టర్ భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల అధికారి సునీల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాటూరు ఉన్నత పాఠశాల ఎన్ఎంఎంఎస్ విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ చేసిన ఎ ఎస్ ఒ సాయి కుమార్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




తెలంగాణ రాష్ట్రస్థాయిలో రేపు ఖమ్మంలో జరుగనున్న జాతీయ ప్రతిభా పరీక్ష ఎన్.ఎం.ఎం.ఎస్ కు హాజరు కానున్న మాటూరు ఉన్నత పాఠశాల విద్యార్థులకు మధిర తహసీల్ ఆఫీసులో లిమండల సహాయ గణాంక అధికారిగా పనిచేస్తున్న డి వి సాయి కుమార్ పరీక్ష సామాగ్రి వితరణగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో హెచ్ఎమ్ చెరుపల్లి శ్రీహరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎ ఎస్ ఒ సాయి కుమార్ మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ప్రతిభా పరీక్షలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నట్లయితే భవిష్యత్తులో ఎదురయ్యే పోటీ పరీక్షల్లో సులువుగా విజయం సాధించవచ్చు అని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చక్కటి చేయూత అందిస్తున్న ఎ ఎస్ ఒ సాయి కుమార్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఇదే సందర్భంగా గత వారంలో మధిరలో జరిగిన జాతీయ బాలోత్సవ్ లో చక్కని ప్రతిభ చూపిన చిన్నారులందరికీ సాయికుమార్ ప్రత్యేక బహుమతులు అందించడం జరిగింది. అనంతరం పాఠశాలలో అన్ని రంగాల్లో చక్కని ప్రతిభ కనపరుస్తున్న 6వ తరగతి చదువుచున్న చిన్నారి ఎలమెల్లి జాస్మిన్ తల్లిదండ్రులు చనిపోవడంతో అమ్మమ్మ వద్దనే ఉంటూ విద్యాభ్యాసం కొనసాగించే విషయాన్ని తెలుసుకొని ఆ చిన్నారి చదువు పూర్తయ్యే వరకు ఆర్థిక సహాయం అందిస్తానని హామీఇస్తూ తక్షణ సహాయంగా వెయ్యి రూపాయలను హెచ్ఎమ్ శ్రీహరి చేతుల మీదుగా జాస్మిన్ కు అందించడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి మాట్లాడుతూ పాఠశాల సమయంలోనే కాక అదనపు సమయంలో ప్రత్యేక తరగతులను నిర్వహిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షకు తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు చౌడవరపు సునీత లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు ,కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, షేక్ ఇబ్రహీం , బొగ్గుల శ్రీనివాసరెడ్డి, లావుడ్య రవికుమార్, ఎం వర ప్రసాద్, పగిడిపల్లి ఇస్సాక్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకున్న మంత్రి పొంగులేటి

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





భద్రాచలంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారిని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఆలయంలోకి ఆహ్వానించి మంత్రికి పరిపట్టం పెట్టి స్వామి వారి యొక్క క్షేత్ర విశిష్టతను మంత్రికి వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. రామాలయంలో ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారి కోవెలలో మంత్రి పొంగులేటికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనాలు ఇచ్చి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపీఎస్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు , అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మీడియాతో మాట్లాడుతూ.... భద్రాచలం రామాలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని దీనిలో భాగంగా ఇప్పటికే 70 కోట్ల రూపాయలను రామాలయం మాడవీదుల అభివృద్ధి కొరకు విడుదల చేయడం జరిగిందని ఈ మాడవీధుల అభివృద్ధికి సుమారు రెండు ఎకరాలకు పైగా భూమి కావాలని ఇప్పటికే అధికారులు దానికి సంబంధించినటువంటి ల్యాండ్ కూడా ప్రజల వద్ద నుండి ప్రజలకు వ్యాల్యూ చేసి భూమిని గుర్తించడం జరిగిందని త్వరలోనే రామాలయం అభివృద్ధి జరగడం ఖాయమని ఆయన అన్నారు. అనంతరం ఆలయ అధికారులతో కలిసి రామాలయ మాడవీధుల అభివృద్ధి పనుల వివరాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులం ఉన్నామని ముగ్గురం కలిసి భద్రాచలం రామాలయం అభివృద్ధిలో ముందుంటామని ఆయన అన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి తుమ్మల కూడా రామాలయం అభివృద్ధికి వెనకడుగు వేయరని పేర్కొన్నారు. భద్రాచలం రామాలయం మీద ప్రేమ ఉంది కనుక భద్రాచలంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించడం జరిగిందని మరొకసారి ఆయన గుర్తు చేశారు.

# కాపు సంఘం వన సమారాధనకు హాజరుకానున్న ప్రముఖులు

మధిర ఆర్సీ ప్రజా జ్యోతి

ఖమ్మం జిల్లా మధిర మండల కేంద్రంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జరగనున్న కాపు వన సమారాధన కార్యక్రమానికి ఎన్టీఆర్ కృష్ణ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు సామినేని ఉదయభాను,ఖమ్మం రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఆర్ జె సి కృష్ణ హాజరుకానున్నట్లు సంబంధిత నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.



# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-రైతులకు ధాన్యం నగదు సకాలంలో అందేలా చర్యలు
-రానున్న 3 వారాల పాటు అప్రమత్తంగా ఉంటూ పక్కాగా ధాన్యం కొనుగోలు చేయాలి
-ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్, జిల్లాలో కొనుగోలు కేంద్రాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 45 వేల 625 మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తే, తేమ శాతం, ఇతర నాణ్యత ప్రమాణాలు వచ్చిన 28 వేల 847 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి 18 వేల 542 మెట్రిక్ టన్నుల ధాన్యం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేశామని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం, ట్యాబ్ ఎంట్రీలో నమోదు చేసిన ధాన్యం వివరాలకు ఉన్న వ్యత్యాసానికి గల కారణాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ ఎంట్రీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యత ప్రమాణాలను పరిశీలించి, తేమ శాతం రాగానే కాంటా వేసి కొనుగోలు చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని బ్యాగుల సరఫరా చేసుకున్నప్పుడు నాణ్యతను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. రానున్న మూడు వారాలలో ధాన్యం ఎక్కువ పరిమాణంలో రానున్నట్లు కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉంటూ ధాన్యం కొనుగోలు సకాలంలో పూర్తి అయ్యే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వరి కొయ్యలను కాల్చవద్దు









-భూమిలోనే పోషకాలపై తీవ్ర ప్రభావం
- పంట దిగుబడి తగ్గే ఛాన్స్
- కలియ దున్నితే ఎన్నో ప్రయోజనాలు
-కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు. సరిత

పాలేరు నవంబర్ 23 ప్రజా జ్యోతి

కూసుమంచి మండలంలోని జుజ్జులరావుపేట గ్రామంలో శనివారం వరి కొయ్యలను తగలబెడుతున్న రైతుల వ్యవసాయ క్షేత్రాలను కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సరిత సందర్శించి రైతులతో ఆమె మాట్లాడుతూ రైతులకు వరి కొయ్యలను తగలబెట్టడం ద్వారా కలిగే దుష్ప్రభావాలను వివరించారు. వరికొయ్యలను తగలబెట్టడం ద్వారా భూమిలో సేంద్రీయ కర్బన శాతం తగ్గి కొంతకాలానికి భూమి నిస్సారంగా మారుతుందని తెలియజేశారు. ఒక టన్ను వ్యర్థాలను తగలబెట్టడం ద్వారా 60 కిలోలు కార్బన్ మోనాక్సైడ్ 1400 కిలోల కార్బన్ డయాక్సైడ్ వాతావరణంలో కలిసిపోతుందని తద్వారా వాయు కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని తెలియజేశారు. భూమిలో ఉన్న ఉపయోగకరమైన సూక్ష్మజీవులు చనిపోతాయని, భూమిలోని తేమశాతం తగ్గుతుందని తెలియజేశారు. కావున రైతులందరూ వరి పంట అవశేషాలను తగలబెట్టకుండా భూమిలో కలియదున్నడం వల్ల భూసారం పెరుగుతుందని, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని, సేంద్రియ కర్బన శాతం పెరుగుతుందని తెలియజేశారు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా డీకంపోజర్ల వంటివి ఉపయోగించి భూమిలో కలియదున్నాలని సూచించారు. అనంతరం జుజ్జులరావుపేట మల్లేపల్లి గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. రైతులందరూ నాణ్యత ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు సాయిరాం, వంశీ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జార?ండ్ లో ఫలించి ఉప ముఖ్యమంత్రి భట్టి వ్యూహం

-జార?ండ్ లో ఇండియా కూటమి ఘన విజయం
- ఏఐసీసీ ఇంఛార్జిగా సక్సెస్ కొట్టిన ఉప ముఖ్యమంత్రి
- మేనిఫెస్టో, ప్రచార వ్యూహం.. అన్నింటా భట్టి మార్క్
- కూటమిని విజయతీరాలకు చేర్చేలా పక్కా ప్లానింగ్
- కేడర్ - లీడర్ల మధ్య సమన్వయం చేస్తూ.. గెలుపుకు కృషి
- వయనాడ్ ప్రియాంక గాంధీ చారిత్రక విజయం
-రాహుల్, ప్రియాంక గాంధీల నాయకత్వం పై మరింత విశ్వాసం
-ప్రియాంక గాంధీ గెలుపు పట్ల మహమ్మద్ జావేద్ హర్షం



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జార్ఖండ్ శాసనసభ ఎన్నికలకు ప్రకటన వెలువడ్డమే తరువాయి అఖిల భార్ కాంగ్రెస్ కమిటీ.. పార్టీకి విధేయుడుగా ముద్ర పడ్డ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కు బాధ్యతలు అప్పగించింది. ఏఐసీసీ ఇంఛార్జిగా, స్టార్ క్యాంపెనర్ గా భట్టి విక్రమార్క జార?ండ్ లో కూటమి గెలుపుకు తిరుగులేని వ్యూహాలు రచించారు. కూటమి పార్టీలతో సీట్ల సర్దు బాటునుంచి మేనిఫెస్టో రూపకల్పన వరకూ అన్నింటా తానై వ్యవహరించారు. కూటమి పార్టీల మధ్య సయోధ్యను కుదర్చడంలోనూ, ఉమ్మడి ప్రచారంలోనూ ఉప ముఖ్యమంత్రి తనదైన శైలిలో ముందుకు దూసుకుపోయారని ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు గుర్రాలను ఎంపిక చేయడంలోనూ, వారి విజయం కోసం కూడా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విస్తృతంగా కృషి చేశారు. ఏడు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని స్థానిక నాయకత్వం, కేడర్, సోషల్ మీడియాకు సూచించారు. ప్రతి గడపకు గ్యారంటీలను చేర్చేలా కేడర్ ను ముందుకు ఉరికించారని జావేద్ తెలిపారు. అదివాసులు రాష్ట్రంగా పేరొందిన జార?ండ్ సంపదను అదానీ, అంబానీ వంటి క్రోని కేపిటలిస్టులకు దోచి పెట్టేలా బీజేపీ వ్యవహరిస్తోందనే వాదనను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రజలకు అర్థమయ్యేలా చెప్పి.. వారిని మెప్పించారు. ప్రజలందరికీ సమాన హక్కులు కావాలంటే రాజ్యాంగ పరిరక్షణ చేయాలని.. అందుకు కాంగ్రెస్ కూటమికి ఓట్లేయాలని భట్టి విక్రమార్క చెప్పిన వాదనను అక్కడి ప్రజలు ఏకకంఠంతో అంగీకరించారని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేస్తున్నాయని జావేద్ అన్నారు. ప్రియాంక గాంధీ గెలుపు.. దేశ రాజకీయలకు మలుపు కేరళ వయనాడ్ పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో విజయం సాధించిన ప్రియాంక గాంధీది చారిత్రక విజయం అమహ్మద్ జావేద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం పట్ల ప్రజాస్వామ్య వాదులు, రాజ్యాంగ, లౌకికశక్తు఍ హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ప్రజాస్వామ్యం బతికి ఉండాలంటే ఒక్క గాంధీ - నెహ్రూ వారసత్వంతోనే సాధ్యం అవుతుంది అని భావించిన ఎంతో విద్యా వంతులు కల్గిన కేరళ ప్రజలు ప్రియాంక గాంధీ ని గెలిపించారని అన్నారు. ప్రియాంక గాంధీ మొట్ట మొదటి సారిగా ప్రత్యక్షంగా ఎన్నికల్లో పోటీ చేసి అత్యధిక మెజారిటీతో గెలవడం పట్ల వయనాడ్ ప్రజలకు గాంధీ కుటుంబం పట్ల ఉన్న అభిమానానికి నిలువెత్తు నిదర్శనం అని ధీమా వ్యక్తం చేశారు. ఝార?ండ్ లోనూ ఇండియా కూటమి విజయం లో ముఖ్య పాత్ర వహించిన డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉండటం ఎంతో ఆనందనీయమని అన్నారు.జార?ండ్ రాజకీయాల్లో 24 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయానికి భట్టి వేసే వ్యూహాలు ముగింపు పలికినట్లు కనిపిస్తున్నాయని అన్నారు.ప్రతి ఐదేళ్లకోసారి ప్రభుత్వాన్ని మార్చే జార?ండ్ ప్రజల తీర్పు, ఈసారి భట్టి అమలు చేసిన వ్యూహాల వల్ల మార్పు చెందారనేది స్పష్టం అవుతోంది అని అన్నారు.

# ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయండి

**-సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ సంయుక్త పిలుపు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఈనెల 26న జరిగే కలెక్టర్ కార్యాలయాల ముట్టడిని జయప్రదం చేయాలని సంయుక్త ప్రశాంత్ మోర్చా, జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు సంయుక్తంగా పిలుపునిచ్చారు. సంజీవరెడ్డి భవన్ లో జరిగిన అఖిలపక్ష కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నాయకుల సంయుక్త సమావేశంలో అఖిల పక్ష నాయకులు మాట్లాడుతూ 2022 సంవత్సరంలో మహత్తర రైతు పోరాటానికి తలగ్గిన మోడీ న్యాయమైన డిమాండ్స్ ని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేస్తానని ఎన్నికల కు ముందు హామీ ఇచ్చి మాట తప్పారన్నారు. పండించిన పంటలకు కనీసం మద్దతు ధర ఇస్తామని నమ్మబలికి రైతులను మోడీ మోసం చేశారన్నారు. గతంతో పోలిస్తే పంటలకు పెట్టుబడి 12 నుండి 15% పెరిగిందన్నారు. కానీ మద్దతు ధర మాత్రం పెరగటం లేదని వారు మాపోయారు. 8 గంటల పని విధానం కై పోరాడి కార్మికులు తెచ్చుకున్న పనిగంటలను 10 గంటలకు మార్చారని , వారికి ఇవ్వవలసిన కనీస వేతనాన్ని కూడా అమలు చేయడం లేదన్నారు. 44 లేబర్ చట్టాలను రద్దుచేసి పెట్టుకుని దారులకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చారన్నారు. నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం 26000 మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని రక్షణ రైల్వే ఆరోగ్యం విద్య వైద్యం తదితర ప్రైవేటీకరణను ఆపాలన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులు అమలు చేయాలని రోజు కనీస వేతనం 600 రూపాయలుగా ఇవ్వాలని పెండింగ్లో ఉన్న ప్రొఫైల్ ను చెల్లించాలని వ్యవసాయ కార్మికులను ఆదుకోవాలన్నారు. ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండిపై పాషా , నగర అధ్యక్షులు నరాల నరేష్ మోహన్ నాయుడు, ఏఐటియుసి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాదె లక్ష్మీనారాయణ తోట రామాంజనేయులు , సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు , ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్ , టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు కే శ్రీనివాస్ , బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్ర శ్రీనివాసరావు , మెరుగు సత్యనారాయణ శ్రీనివాస్, టి యు సి ఐ నగర అధ్యక్షులు ఎం లక్ష్మీనారాయణ , ఐఎన్టియుసి పట్టణ నాయకులు సంగయ్య ,వేణు , రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# తేమ శాతంతో సంబంధం లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్ నాయక్ డిమాండ్.**

**-ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.**



**పాలేరు నవంబర్23 ప్రజా జ్యోతి**

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన తర్వాత తేమతో సంబంధం లేకుండా ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొంతు రాంబాబు, మాదినేని రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు శనివారం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు .ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ రైతులు ఆరుగాలం పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించిన వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, తేమశాతంతో ఆలస్యం చేసి రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, రానున్న రెండు మూడు రోజుల్లో తుఫాను ప్రభావం ఉండటం వల్ల రైతుల పంట తడవకోకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లే కాటాలు వేసుకుని రైతులను ఇబ్బందులకు గురి చేయకుండా కాటాలు కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొంతు రాంబాబు, మాదినేని రమేష్, మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజశేఖర్ బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు మల్లెల సన్మత్ రావు యడవల్లి రమణరెడ్డి, చలపతిరావు, రామారావు శ్రీనివాసరావు, రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు





**కారేపల్లి, నవంబర్ 23,ప్రజా జ్యోతి :**

వయనాడు ఉప ఎన్నికల్లో ప్రియాంక గాంధీ, జార?ండ్లో కాంగ్రెస్ కూటమి గెలుపొందడంతో శనివారం మండల కాంగ్రెస్ శ్రేణులు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో విజయోత్సవ సంబరాలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, సీట్లు పంచి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్ మాట్లాడుతూ వయనాడు పార్లమెంట్ ఉప ఎన్నికల్లో అత్యధికంగా సుమారు 4 లక్షల పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీతో విజయాన్ని సాధించిన ప్రియాంక గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు. ఝార?ండ్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎన్నికల ప్రసార ఇంచార్జిగా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని ముందంజలో నడిపించి పార్టీ విజయానికి ఎంతో ఎనలేని కృషిచేసి ఎన్నికల ఫలితాలలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇండియా కూటమి విజయాన్ని సొంతం చేసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తలారి చంద్ర ప్రకాష్, సురేందర్ మనియర్, మేదరి టోని, పొలగాని శ్రీనివాస్, అడ్డగొడ ఐలయ్య, ఓం ప్రకాశబూబ్, గుగులోత్ భీముడు, ఎండి యాకుబ్ అలీ, గమిడి నరసింహారావు, షేక్ మజీద్ పాషా, షఫీ, అనిఫ్, తాజుద్దీన్, సంగు నాగయ్య, బోడ సెట్రం, ముత్యాల సురేష్, శంషుద్దీన్, తొగర శ్రీను, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చట్టాలు పట్ల అవగాహన ఉండాలి

**-6వ జిల్లా జడ్జి శ్రీనివాసరావు.**




**సత్తుపల్లి నవంబర్23 ప్రజా జ్యోతి.**

విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కలిగి వుండాలి అని 6 వ అదనపు జిల్లా జడ్జి యం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న కాలానికి,విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని,మంచి,చెడు విషయాలను ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని, చెడుని వదిలి మంచిని గ్రహించి,క్షణిక ఆవేశాలకు వెళ్ళవద్దు అన్నారు.ఉన్నత లక్ష్యంతో,ప్రణాళిక బద్ధంగా చదివి,లైఫ్ లో స్థిరపడాలి అని అన్నారు. చట్టాలు గురించి తెలుసుకొని, సమాజంలో అందరికీ తెలియజేసే బాధ్యత విద్యార్థులపై ఉన్నదన్నారు. సమాజంలో చెడు వ్యసనాలకు బానిస అవకుండా,విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును ఎంచుకొని, సమాజానికి తల్లిదండ్రులకు,మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి ఆయేషా షరీన్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వద్దే లావణ్య, న్యాయవాదులు నల్లగట్ల విజయ్ కుమార్,బొర్రా వెంకటేశ్వరరావు ,కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వరరావు, అధ్యాపకులు,కోర్టు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వ ప్రజా విజయోత్సవాలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఈ నెల 30 వ తేదీన మహబూబ్‌నగర్‌లో నిర్వహించే రైతు సదస్సు వంటి అంశాలపై ముఖ్యమంత్రి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారుల సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు అభివృద్ధి చేసిన కొత్త వంగడాలు, ఆయిల్ ఫామ్ కంపెనీల నూతన ఆవిష్కరణలు, రైతులకు ఉపయోగపడే విధంగా ఇటీవలి కాలంలో వివిధ కంపెనీల వినూత్న ఉత్పాదనలన్నీ స్టాళ్లలో ఉంచేలా ఏర్పాట్లు చేయాలి.ఆధునిక పరికరాల వినియోగం, ఎలక్ట్రిక్ ట్రాక్టర్లు, డ్రోన్ల వాడకం వంటి సాంకేతిక పరికరాలన్నింటినీ సదస్సు నిర్వహించే చోట ప్రయోగాత్మకంగా ప్రదర్శనకు సిద్ధంగా ఉంచాలి.ఈ సదస్సులో రాష్ట్రంలోని రైతులు పెద్ద ఎత్తున పాల్గొనేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలి. రైతుల్లో అవగాహన పెంచడానికి వీలుగా సదస్సును ఒకరోజు కాకుండా 28 వ తేదీ నుంచి మూడు రోజుల పాటు నిర్వహించేలా స్టాళ్లను ఏర్పాటు చేసి అందుబాటులో ఉంచాలి.తద్వారా రైతులు దేశంలో వ్యవసాయ సాగు విధానాల్లో వస్తున్న మార్పులపై అవగాహన పెంచుకునేలా ఈ సదస్సు ఉపయోగపడాలి.రుణమాఫీ అంశం చర్చకు వచ్చినప్పుడు, రాష్ట్రంలో రూ.2 లక్షల వరకు 23 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేసినట్టు అధికారులు సీఎంకి వివరించారు.కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో నమోదైన పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ వంటి కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా సీఎంకి నివేదికను అందించారు.సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు..కొన్నిచోట్ల ఆధార్ నెంబర్ల తప్పులు, బ్యాంకు ఖాతాల్లో నమోదైన పేర్లలో తప్పులు, కుటుంబాల నిర్ధారణ వంటి కారణాలతో కొందరికి రుణమాఫీ జరగలేదని వచ్చిన ఫిర్యాదులపై అధికారులు ఈ సందర్భంగా సీఎంకి నివేదికను అందించారు.ఈ సమావేశంలో సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మాల సింహ గర్జన మీటింగ్ ను జయప్రదం చేయండి

**-ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం**

ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి



మాల మహానాడు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం అధ్యక్షతన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి విస్తృతస్థాయి సమావేశం చర్చి కాంపౌండ్ కమ్యూనిటీ హాల్ నందు జరిగింది. ఈ సమావేశానికి ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కో చైర్మన్ గోపోజు రమేష్ పాల్గొని మాట్లాడుతూ డిసెంబర్ ఒకటో తారీఖు నాడు హైదరాబాద్ పేరేడు గ్రౌండ్ లో జరిగే మాల సింహగర్జన మీటింగ్ ను జయప్రదం చేయాలని కోరుతూ పిలుపునిచ్చారు. ఈ సభ సక్సెస్ కావాలంటే ప్రతి గ్రామము నుండి ప్రతి మాల సింహాల వలె కథం దొరుకుతూ చలో హైదరాబాద్ చలోమాల అంటూ కదలాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. మరో చైర్మన్ పళ్ళ రాజశేఖర్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసుకున్నటువంటి నియోజకవర్గ కన్వీనర్సు ప్రతి గ్రామానికి వెళ్లి మీటింగ్ కు రావాలని కదిలించే బాధ్యతలు ముమ్మరం చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంతెటి వీరభద్రం మాట్లాడుతూ డిసెంబర్ 1న జరగబోయే మాల సింహగర్జన మీటింగును జయప్రదం చేసుకొనుటకు జిల్లాల వేయబడినటువంటి కో కన్వీనర్ టీం లీడర్స్ విస్తృతంగా గ్రామాలలో తిరిగి ప్రచారం చేస్తూ వాహనాలు మాట్లాడుకునే విధంగా ఎడ్యుకేటెడ్ చేయాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఎఫ్ గోపీనాథ్ రిటైర్డ్ ఆర్డీవో గులగట్టు ఎల్లయ్య గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ మోటపోతుల బాబురావు దుంపల రవి నారమళ్ళ వెంకన్న నియోజకవర్గ ఇన్చార్జీలు మూడుసు జాకుబ్ దామల్ల సత్యనారాయణ కొట్టే సుధాకర్ గుమ్మడి కనకరాజు లాయర్ ప్రకాశం దాసరి శ్రీనివాస్ మెట్టు వెంకటేశ్వర్లు వరద నరసింహారావు తురక నాగేశ్వరరావు కొప్పుల లక్ష్మీనరసింహారావు పేరం మల్లయ్య కొరివి భాస్కర్ కొర్లపాటి చిరంజీవి తలారి రాధాకృష్ణ బిందె రమేష్ కుమ్మరి వీరబాబు జమ్మి వీరబాబు ఎర్ర గంగాధర్ గాదరి బాబు దారా సంజీవరావు తెలుగమల్ల కాశయ్య నామ ఏసురత్నం గండమల్ల సంగయ్య మీడియా ఇన్చార్జి పాగా యోనాలతోపాటు టీం లీడర్స్ విస్తృతంగా అందరు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ను అభినందించిన... అంబేద్కర్ సంఘ సభ్యులు

సత్తుపల్లి నవంబర్23 ప్రజా జ్యోతి.



ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన వేంసూర్,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శనివారం వారి స్వగృహంలో అంబేద్కర్ సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సొసైటీ ఫర్ సోషల్ ఆడిట్ అకౌంట్ ట్రాన్స్పరెన్సీ సంస్థలు స్టేట్ రిసోర్స్ పర్సన్ గా పనిచేసి, ఎక్కడ అవినీతి జరక్కుండా కాపాడిన వ్యక్తి అన్నారు. అలాంటి వ్యక్తికి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పదవి ఇచ్చి, రైతులకు ఇంకా మంచి సేవలు చేయాలని పిలిచి పదవి ఇచ్చిన ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు అభినందనలు తెలిపారు. రైతులకు కూడా మెరుగైన సేవలందించి,ముందు ముందు ఇంకా మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. సన్మానించిన వారిలో డాక్టర్ దాసరి ఏడుకొండలు,గుంటూరు శ్యాంబాబు,వెంకన్న, పురుషోత్తం,గణేష్ తదితరులున్నారు.

# ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25కు వాయిదా

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

మధిర లో నవంబర్ 24న జరుపతలపెట్టిన ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమం నవంబర్ 25 (సోమవారం) కు వాయిదా పడినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజాపాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా నవంబర్ 25న మధిర లో జయ జయహే ప్రజా పాలన కార్యక్రమం చేపడుతున్నట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో తెలంగాణ సంగీత, నాటక అకాడమీ చైర్ పర్సన్ ప్రొ. ఆలేఖ్య పుంజాలా చే సాంస్కృతిక కార్యక్రమాలు సాయంత్రం 6 గంటల నుండి నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు హాజరవుతారని, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# బొందలపాటి కుటుంబానికి ఎమ్మెల్యే మట్టా పరామర్శ



సత్తుపల్లి నవంబర్23 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బొందలపాటి శ్రీనివాసరావు వారి తండ్రి రాఘవయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శనివారం ఆయన దిశదినకర్మ కావడంతో సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం సానుభూతి వ్యక్తం చేశారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,కమల్ పాషా, శివ వేణు, కర్లపూడి రామారావు,దేవరపల్లి సాంబశివరావు,చీకటి చిట్టి రావు,వీరబాబు, కారుమంచి రవీంద్ర,తాళ్లూరి సత్యనారాయణ,కాంగ్రెస్ నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువకులకు క్రీడా సామాగ్రి వితరణ

ఎస్ కె గౌసుద్దీన్.



**కారేపల్లి, నవంబర్ 23, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి భరత్ నగర్ కాలనీలో పలువురు యువకులకు శనివారం బిఆర్ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ 6000 రూపాయల విలువైన షటిల్ కిట్లు, బ్యాట్లు , క్రీడా సామాగ్రిని వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ,శారీరక ఆరోగ్యానికి దోహదం చేస్తాయని, అందుకే గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో క్రీడా సామాగ్రిని అందజేశానన్నారు. తమపై అభిమానంతో క్రీడా సామాగ్రి అందజేసిన షేక్ గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా యువకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి కలియుల్లా ఖాన్, చెవుల అనిల్, సద్దాం హుస్సేన్, అబ్దుల్ వహీద్, సోమందల నాగరాజు, తడికమ్మల నరేష్, ఫిరోజ్, భరత్ నగర్ కాలనీ యువత పాల్గొన్నారు.

## మామిడి తోటలో ప్రస్తుతం చేపట్టాల్సిన యాజమాన్య పద్ధతులు

-పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి. అపర్ణ



**పాలేరు నవంబర్ 23 ప్రజా జ్యోతి**

పాలేరు డివిజన్ లో 2,240 ఎకరాలలో మామిడి తోటలు సాగులో ఉందని పాలేరు డివిజన్ ఉద్యాన అధికారి పి. అపర్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆమె రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ డిసెంబర్ మాసం లో చేపట్టే యాజమాన్యాయం పైనే పంట దిగుబడులు చేయవలసిన యాజమాన్య పద్ధతులు రైతులకు వివరిస్తూ1. మామిడి లో పూమొగ్గలను ఉత్తేజపరిచి త్వరగా తెప్పించడం కోసం ఆడపూల శాతం పెంచడానికి పొటాషియం నైట్రేట్ 10 గ్రా. (మల్టీ -%N%) ం బోరాన్ 2 గ్రా. ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చెయ్యాలని ఆమె రైతులకు సూచించారు.2. మామిడిలో పూత రాకముందు డిసెంబర్ నెలలో తేనెమంచు పురుగులు చెట్ల మొదళ్ళలో, కొమ్మల బెరళ్ళలో దాగి ఉంటాయి. పూత సమయానికి చెట్టుపైకి ఎగబాకి పూగుత్తులను ఆశించి నష్టపరుస్తాయి. కాబట్టి ఈ దశలోనే తేనె మంచు పురుగులను నివారించుటకు ఆసిఫేట్ 1.5 గ్రా. లీటర్ నీటికి లేదా క్లోరిపైరిపాస్ 2.5 మి. లీ. లీటర్ నీటికి, నువాన్ అనే మందును (0.5 మి. లీ లీటర్ నీటికి ) కలిపి పిచికారీ చేయాలి అని ఆమె తెలిపారు.3. పూత ప్రారంభదశ లో ఉన్నప్పుడు ఇమిడాక్లోప్రిడ్ (0.5 మి. లీ / లీటర్ నీటికి ) లేదా థాయోమిథాకాసామ్ (0.4 గ్రా. లీటర్ నీటికి ) మందును నీటిలో కరిగే గంధకాన్ని (3గ్రా./ లీటర్ నీటిలో ) కలిపి పిచికారీ చేసి తేనెమంచు పురుగును, బూడిద తెగులును అరికట్టవచ్చును. ఈ మందుల పిచికారిని రైతులు పాటించి ఈ చీడల నుండి పూతలు నష్టపోకుండా జాగ్రత్తపడగలరు. లేని యెడల పూత రాలిపోవడం పిందె సరిగా ఏర్పాడకపోవడం వంటి సమస్యలు వస్తాయని ఆమె మామిడి తోటలు సాగు చేస్తున్న రైతులకు సూచనలు తెలిపారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకించండి

- నవంబర్ 26న ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలి




**తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి :**

కేంద్రంలో నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని శనివారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో కామ్రేడ్ గజ్జల వెంకటయ్య భవన్ లో పాలేరు డివిజన్ స్థాయి విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా (యస్ కే యం ) ఇచ్చిన పిలుపులో భాగంగా గజ్జల వెంకటయ్య భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ రైతు నాయకులు తిరుమలయపాలెం మాజీ జడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్, ఏఐకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య, ఏఐపీకేఎస్ రాష్ట్ర నాయకుడు కమ్మ కోమటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యంగా రైతులకు మద్దతు ధర, మూడు నల్ల చట్టాలకు, లేబర్ కోడులను వ్యతిరేకిస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపులో భాగంగా ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని, 2022 సంవత్సరంలో మహత్తర రైతాంగ పోరాటం ఢిల్లీలో జరిగిన సందర్భంగా రైతులకు కనీస మద్దతు ధర ప్రకటిస్తామని హామీ ఇచ్చినా ఇప్పుడు ఆ విషయాలను బిజెపి కేంద్ర ప్రభుత్వం మర్చిపోయినట్లు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఈ విలేకరుల సమావేశం ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. బహుజన ముక్తి పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందడి ఇజ్రాయిల్, ఉన్నాం రాజశేఖర్, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు గొర్రెపాటి రమేష్, ఏఐపీకేఎస్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి మారుతి మల్లయ్య, అధ్యక్షుడు బానోతు శంకర్, ఏఐకేఎంఎస్ నాయకుడు పేరం వెంకటేశ్వర్లు, టి యు సి ఐ పాలేరు ఏరియా అధ్యక్షులు గోస్ పుల్లయ్య, ఏఐపీకే ఎమ్మెస్ పాలేరు డివిజన్ అధ్యక్షుడు సోమనపల్లి వెంకటేశ్వర్లు, అమ్మోజు బ్రహ్మాచారి, పి వై ఎల్ మండల కార్యదర్శి పరికపల్లి మధు, పిడీఎస్యు మండల నాయకుడు తిమ్మిడి రఘుబాబు, ఇందుర్తి శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ గాంధీ కుటుంబంతోనే సాధ్యం

-ప్రియాంక గాంధీ గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన
-పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్

**తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి :**

కేరళ లో వయనాడ్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ప్రియాంక గాంధీ ఘనవిజయం సాధించడం పట్ల పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ నజీర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా షేక్ నజీర్ మాట్లాడుతూ మొదటి సారి ప్రత్యక్ష రాజకీయాల్లో ఆరెంగేట్రం చేసిన ప్రియాంక గాంధీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించడం పట్ల అక్కడి ప్రజలు గాంధీ కుటుంబం పట్ల, నెహ్రూ వారసత్వం పట్ల ఎంత విధేయత చూపుతున్నారో మరో మారు నిరూపితం అయిందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి న్యాయ బద్ధంగా గెలవలేదని ఆరోపించారు. దీనికి నిదర్శనమే ఎంతో విద్యా వంతులైన కేరళ ప్రజలు కాంగ్రెస్ కు అండగా ఉన్నారని తెలుస్తుందని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ గాంధీ కుటుంబంతోనే సాధ్యం అని కేరళ ప్రజలు విశ్వసిస్తున్నారని తెలిపారు. ప్రియాంకా గాంధీ కి అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించిన వయనాడ్ ప్రజలకు పాలేరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# మోడీ ధర్మ పాలనకు నిదర్శనం మహారాష్ట్ర విజయం

**సత్తుపల్లి నవంబర్23 ప్రజా జ్యోతి.**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ధర్మ పాలనకు నిదర్శనం మహారాష్ట్ర ఘనవిజయం అని,ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామాలింగేశ్వరరావు అన్నారు. శనివారం ఆయన మహారాష్ట్ర ఎన్నికల సందర్భంగా మాట్లాడుతూ, ప్రజలకు మోడీ పరిపాలనపై నమ్మకం వచ్చిందని, నరేంద్ర మోడీ తోనే దేశం అభివృద్ధి చెందుతుంది అని,288 సీట్లకు గాను 220 ఎన్డీఏకు కట్టబెట్టి అఖండ విజయం అందించిన,మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను పై ప్రజలు నమ్మలేదని స్పష్టమైంది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎప్పుడు ఎన్నికలు జరిగినా, భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన తెలియజేశారు.

# బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మికుల లేబర్ కోడులను రద్దు చేయాలి

-మోడీ రైతు, కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా 26న ఖమ్మం కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

-బచ్చొదులో విస్తృతంగా ప్రచారం చేసిన అఖిల భారత రైతు కూలీ సంఘం ( ఏ ఐ కె యం యస్ ) నాయకులు




**తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి :**

సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేయం) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తిరుమలయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఖమ్మం జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మికుల నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ... లక్షలాదిమంది రైతుల, కార్మికులతో 13 నెలల పాటు సాగిన వీరోచిత ఢిల్లీ రైతాంగ ఉద్యమంలో 800 మంది అమరులైన ఉద్యమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉద్యమానికి దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పి రైతులకు, కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను రద్దు చేస్తానని పంటల గిట్టుబాటు ధర చట్టం అమలు చేస్తానని పార్లమెంట్ సాక్షిగా లిఖితపూర్వకంగా రాసి ఇచ్చి వాటిని రద్దు చేయకుండా దేశంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి తిరిగి అట్టి చట్టాలను మరల దొడ్డి దారిన ప్రవేశపెట్టి అమలుకు పూనుకున్నాడని బహుళ జాతియ కంపెనీలకు బడా పారిశ్రామిక వేత్తలకు తాకట్టు పెట్టినాడని దీని మూలంగా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర సంక్షోభానికి గురి అయ్యే పరిస్థితికి వచ్చిందని సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకొనుటకై అన్ని వర్గాల ప్రజలు ఐక్యమై ఉద్యమించాలని అందులో భాగంగా ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల 26న ఖమ్మం కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నా కార్యక్రమంలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు పోలీస్ సంఘం ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు పేరా వెంకటేశ్వర్లు, మండల నాయకులు శ్రీనివాసరెడ్డి, పిరం పట్టాభి, రామచంద్ర, భారత కార్మిక సంఘాల సమైక్య ఐఎఫ్టియు జిల్లా నాయకులు నందిపాటి ఉపేందర్, ఎల్లయ్య, యువజన సంఘం నాయకులు రామకృష్ణ, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# చివరి దశకు చేరుకున్న కుటుంబ, కులగణన సర్వే.

-13 రోజులు.. 21528 నివాసాలలో సర్వే పూర్తి.

-తిరుమలాయపాలెం మండలంలో 96 శాతం పూర్తి.

-26వ తేదీ వరకు పూర్తి చేస్తామంటున్న అధికారులు.





**తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి :**

తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబాల సర్వే 13 రోజుల్లో 21528 కుటుంబాల నమోదు సేకరణ జరిగిందని, తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా ముమ్మరంగా కొనసాగుతోందని మండల తాసిల్దార్ పి వి రామకృష్ణ ఓ ప్రకటనలో తెలియజేశారు.. ఈ కులగణన సర్వేలో భాగంగా సామాజిక, ఆర్థిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ వివరాలను సేకరిస్తున్నారు. ఈ సమగ్ర ఇంటింటి సర్వే లో మొత్తం 22749 నివాసాలు గుర్తించగా, నిన్నటి వరకు సుమారుగా 21528 నివాసాలలో సర్వే పూర్తి చేసి 96 శాతం సాధించిందన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం లోని 41 గ్రామాల పరిధిలో నిర్వహిస్తున్న సర్వేలో అన్ని విభాగాలకు చెందిన అధికారులు 184 బ్లాకులకు గాను 148 ఏన్యుమరేటర్లు, 13 మంది సూపర్వైజర్ తో పాటు మండల స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి, పాలేరు కాంసెన్సీ స్పెషల్ ఆఫీసర్ నూరుద్దీన్, అడిషనల్ చార్జ్ ఆఫీసర్ ఎంపీడీవో సిలార్ సాహెబ్, చార్జ్ ఆఫీసర్ మండల తహసిల్దార్ పీవీ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పర్యవేక్షణలో సర్వేలు జరుగుతున్నాయి. ఉపాధ్యాయులు ఉదయం పాఠశాల విధులకు హాజరై మధ్యాహ్నం తర్వాత సర్వేకు వెళుతుండగా ఇతర విభాగాల అధికారులు సర్వేకు పూర్తి సమయం కేటాయిస్తున్నారు. తిరుమలాయపాలెం మండలంలో కుటుంబ సర్వే ఈనెల 6న మొదలైన, ఇంటింటికి వివరాల సేకరణ మాత్రం 9వ తేదీన ప్రారంభమైంది. ఈ 13 రోజుల్లో మండల వ్యాప్తంగా ఇప్పటివరకు 96 శాతం పూర్తయినట్లు ఏ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి తెలిపారు. సర్వేకు వెళ్లిన సమయంలో ఇంటి వద్ద కొన్ని ప్రాంతాలలో ఎవరు ఉండకపోవడం, ఇంటికి వచ్చాక రేషన్ కార్డులు వెతకడంతో చాలా సమయం పడుతుందంటున్నారు. ఒక ఇంటి యజమానులు వివరాలు వెల్లడించడంలో తీవ్ర జాప్యం జరుగుతుందంటున్నారు. ఇక స్టిక్కర్లు వేసినప్పుడు ఒకే కుటుంబం అని చెప్పిన వారు, సిబ్బంది సర్వేకు వెళ్ళినప్పుడు ఓకే ఇంట్లో రెండు మూడు కుటుంబాలు ఉన్నాయని చెబుతున్నారన్నారు, అందువల్ల అదనపు సమయం పడుతుందని అయినప్పటికీ ఈనెల 26 వరకు సర్వే పూర్తి చేస్తామని పేర్కొన్నారు. మండల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సిబ్బందికి సలహాలు సూచనలు ఇస్తున్నారు. సమగ్ర సర్వే చురుగ్గా కొనసాగుతుందని మండల తాసిల్దార్ పీవీ రామకృష్ణ మండల స్పెషల్ ఆఫీసర్ సుమన్ చక్రవర్తి, ఏ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు. సమగ్ర సర్వే చేసేందుకు వివిధ ప్రభుత్వ శాఖ ఉద్యోగుల తో పాటు అంగన్వాడి, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో సమగ్ర సర్వే సజావుగా జరుగుతుందని వారు తెలిపారు.

# స్మార్ట్ కార్డు ద్వారానే ప్రభుత్వ పథకాలకు అర్హుల ఎంపిక

-ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీ నిర్ణయమే ఫైనల్

-తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-ఖమ్మం రూరల్ మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**పాలేరు నవంబర్23 ప్రజా జ్యోతి**

అన్ని ప్రభుత్వ పథకాలకు అర్హులను ఇక నుంచి స్మార్ట్ కార్డు ద్వారా ఎంపిక చేస్తామని, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని, ఇండ్ల ఎంపికలో గ్రామ కమిటీల నిర్ణయమే ఫైనల్ అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలంలో శనివారం మంత్రి పర్యటించారు. ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. నిధులతో చేపట్టిన పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లి గ్రామంలో 30 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్లు, మద్దులపల్లి గ్రామంలో 45 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్లు, స్మశాన వాటిక పనులకు, గుర్రాలపాడు గ్రామంలో 70 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత సంవత్సరం ఇదే సమయంలో ఎన్నికల ప్రచారంలో ఉన్నామని, మనం చూస్తుండగానే ఒక సంవత్సరం గడిచిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో మంచి స్థాయిలో తను ఉండటానికి కారణం ఈ ప్రాంత ప్రజలు అని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో కొన్ని అమలు చేశామని, చేయాల్సినవి ఇంకొన్ని ఉన్నాయని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు కోసం తానే మంత్రిగా ఉన్నానన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు కోసం ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డిసెంబర్ మొదటి వారంలో గ్రామ సభలు నిర్వహించి దళారుల ప్రోద్బలం లేకుండా, ఎవరికి ఒక్క రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేకుండా అర్హులకు పారదర్శకంగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ప్రతి కుటుంబానికి స్మార్ట్ కార్డు అందిస్తామని, దీని ద్వారానే పేదలకు రేషన్, అర్హులకు వృద్ధాప్య పెన్షన్, ఆరోగ్యశ్రీ, గృహ జ్యోతి , 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మొదలగు పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ ఏడి సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు

**తిరుమలాయపాలెం, నవంబర్ 23, ప్రజా జ్యోతి :**



తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా. ఆర్. ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. జన్మదినం పురస్కరించుకుని బిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి వేడుకలా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీస్ డిపార్ట్మెంట్ లో ఉండి, అడవులలో ఉన్న అన్నలను జనజీవన స్రవంతిలోకి తీసుకువచ్చిన మానవతావాది, అలాగే ఎందరో విద్యార్ధులను ఉన్నత చదువులు చదువుటకు ప్రోత్సహించి, పేరు పొందిన యూనివర్సిటీలకు విద్యార్ధులను చేర్పించిన గొప్ప జ్ఞానీ, ప్రజలకు సేవ చేసేందుకు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకొని ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తి డా.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అలాంటి మహోన్నత భావాలు కలిగిన డాక్టర్ ప్రవీణ్ నాయకత్వం ను అందరూ బలపరచాలని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు గంట కృష్ణ, గుగ్గిల అశోక్, పోలపొంగు వెంకటేశ్వర్లు, గద్దల మన్మధరావు, గద్దల విజయ్, కొమ్ము రాఘవులు, చిత్రా చిరంజీవి, నేలమర్రి బాబు, గద్దాల రామకృష్ణ, గద్దల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.